TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 186 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శనివారం.31.01.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## కిక్కిరిసిన మేడారం



ములుగు :అమృత్ తెలంగాణ: మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర మూడో రోజైన శుక్రవారం భక్తులు పోటెత్తారు. సమ్మక్క, సారలమ్మ, పగిడిగిద్దరాజు, గోవిందరాజులు గద్దెల వద్దకు చేరుకోవడంతో మేడారం జనసంద్రంగా మారింది. ప్రముఖులు సైతం సందర్శనకు రావడంతో రహదారులన్నీ రద్దీగా మారాయి. శుక్రవారం ఉదయం హెలికాప్టర్‌లో మేడారం చేరుకున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయకు మంత్రి సీతక్క స్వాగతం పలికారు. వారు వనదేవతలను దర్శించుకుని నిలువెత్తు బంగారం(బెల్లం) సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మంత్రి దనసరి అనసూయ కుటుంబ సమేతంగా సమ్మక్క సారలమ్మల దర్శనం చేసుకున్నారు.

దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వనదేవతలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. క్యూలైన్‌లో ఉన్న భక్తులకు పసుపు, కుంకుమ అందించారు. బ్రిటిష్ డిప్యూటీ హై కమిషన్ గ్యారత్ వెన్ వుమెన్ అమ్మవారి దర్శనం చేసుకొని నిలువెత్తు బంగారం చెల్లించారు. అనంతరం గద్దల వద్ద జరిగిన నూతన కట్టడాలు అభివృద్ధి గురించి, అందులోని విశేషాలు గురించి మంత్రి సీతక్క ఆయనకు వివరించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజ్ మేడారానికి విచ్చేసి తల్లులకు మొక్కులు సమర్పించారు. అలాగే, ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ మేడారం జాతరను సందర్శించి వనదేవతల దర్శనం చేసుకున్నారు.

మేడారంలో మొక్కులు చెల్లించుకున్న డీజీపీ, తదితరులు

మేడారంలో సమ్మక్క, సారలమ్మలను రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి, అడిషనల్ డీజీపీ సౌమ్య మిశ్రా, పొలిటికల్ ఎకనామిక్ అడ్వైజర్ నళిని రఘురాం తదితరులు దర్శించుకుని మొక్కలు చెల్లించారు. ఈ సందర్భంగా జాతరలో శాంతిభద్రతలు, ట్రాఫిక్ పరిస్థితులను ములుగు జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్‌ను అడిగి తెలుసుకున్నారు. కమాండ్ కంట్రోల్‌లో సీసీ కెమెరాల ద్వారా మేడారం పరిసర ప్రాంతాలను పరిశీలించారు.

## మాజీ సీఎం కేసీఆర్‌కు రెండో నోటీస్




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు(కేసీఆర్)కు సిట్ రెండోసారి నోటీస్ జారీ చేసింది. ఫిబ్రవరి ఒకటో తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు నందినగర్‌లో మీ నినివాసంలో విచారిస్తామనీ, అందుబాటులో ఉండాలని స్పష్టంగా పేర్కొంది. శుక్రవారం రాత్రి తొమ్మిదిన్నర గంటల ప్రాంతంలో హైదరాబాద్‌లోని నందినగర్‌లో గల కేసీఆర్ నివాసానికి నోటీసు ఇవ్వడానికి సిట్ అధికారులు వెళ్లారు. ఇంటికి తాళం వేసి ఉంది. అక్కడ సెక్యూరిటీ గార్డులు మాత్రమే ఉన్నారు. దాంతో సిట్ అధికారులు తాము తీసుకొచ్చిన నోటీసును అక్కడ గోడకు అంటించారు. అక్కడకు వచ్చిన మీడియా ప్రతినిధులతో మాట్లాడటానికి సిట్ అధికారులు నిరాకరించారు. తాము 160 సెక్షన్ ప్రకారం నోటీసు ఇస్తున్నామనీ, ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి విచారించాల్సి ఉందని అందులో సిట్ పేర్కొంది.

మీరు కోరినట్టు ఎర్రబెల్లిలో ఉంటున్న వ్యవసాయ క్షేత్రానికి రావడం సాధ్యపడదనీ, విచారణ కోసం తాము వినియోగిస్తున్న సున్నితమైన రికార్డింగ్ పరికరాలు, సాంకేతికతను అక్కడకు తీసుకురావడం సాధ్యపడదని స్పష్టం చేసింది. అధికారిక రికార్డుల ప్రకారం మీ నివాస స్థలం చిరునామాగా నందినగర్‌లోని ఇంటి పేరే ఉందని పేర్కొంది. నందినగర్‌లోని నివాసంలోనే కేసీఆర్‌ను విచారించాలని సిట్ స్పష్టమైన నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. కాగా, గురువారం ఇచ్చిన నోటీసుకు కేసీఆర్ స్పందిస్తూ...తనను ఎర్రబెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలోనే విచారించాలనీ, భవిష్యత్తులో ఇచ్చే ఏ నోటీసులనైనా ఆ చిరునామాకే పంపించాలని సిట్‌కు రాసిన లేఖలో కోరిన విషయం విదితమే. 65 ఏండ్లు పైబడిన వారిని వారు ఉంటున్న ప్రదేశానికే వచ్చి విచారించాలని గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను కూడా కేసీఆర్ ప్రస్తావించిన సంగతి తెలిసిందే.

తాజాగా కేసీఆర్‌కు నోటీసులిచ్చే ముందు సీపీ సజ్జనార్ నేతృత్వంలోని సిట్ అధికారుల బృందం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమావేశమైంది. నోటీసు అంశంపై సుధీర్ఘంగా చర్చించింది. కేసీఆర్ లేవనెత్తిన కొన్ని అంశాలను న్యాయ నిపుణులతో చర్చించి నందినగర్‌లోని నివాసంలోనే విచారణ సాగించాలని తుది నిర్ణయం తీసుకున్నది. ఇదిలా ఉంటే సిట్ ఇచ్చిన నోటీసుపై కేసీఆర్ తరుపు న్యాయవాదులు స్పందిస్తూ..తక్షణం 160 ప్రకారం కేసీఆర్‌కు నోటీసు ఇవ్వడం చెల్లదనీ, ముఖ్యంగా 65 ఏండ్లు పైబడిన వారు ఎక్కడ ఉంటే అక్కడకే వెళ్లి విచారించాలనే సుప్రీం ఆదేశాలున్నాయని వాదించారు. మరోవైపు, తాజా పరిణామాలపై ఎర్రబెల్లిలోని ఫామ్‌హౌజ్‌లో బీఆర్ఎస్ అగ్రనాయకులు హరీశ్‌రావు, జగదీశర్వర్‌రెడ్డితో పాటు మరికొందరు న్యాయనిపుణులతో కేసీఆర్ సమావేశమైనట్టు తెలిసింది. నందినగర్‌లో విచారణకు హాజరు కావాలంటూ సిట్ తన నోటీసులో ఆదేశించడంపై న్యాయపరంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయంపై నిపుణులతో ఆయన సమాలోచనలు జరిపినట్టు విశ్వసనీయ సమాచారం.

## తెగని పంచాయితీ



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నదీ జల వివాదాల పరిష్కారానికి కేంద్ర జలశక్తి శాఖ ఏర్పాటు చేసిన కమిటీ తొలి సమావేశం అర్థాంతరంగా ముగిసింది. సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) చైర్మెన్ అనుపమ్ ప్రసాద్ అధ్యక్షతన శుక్రవారం ఢిల్లీలో రెండు గంటలపాటు జరిగిన సమావేశంలో ఎలాంటి ముందడుగు పడలేదు. ఎజెండాలో 12 అంశాలు చేర్చాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. పోలవరం, నల్లమల సాగర్ ప్రాజెక్టును ఎజెండాలో చేర్చొద్దని కోరింది. కృష్ణా వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యూనల్-2(కేడబ్ల్యూ డీటీ) తీర్పు వచ్చే వరకు కృష్ణా నీటిలో 50 శాతం నిటిని వాడుకునే అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది.

రెండు రాష్ట్రాల మధ్య నదీ జలాలకు సంబంధించి అనేక సమస్యలు, వివాదాలు కొనసాగుతున్నాయనీ, వాటన్నింటిని ఎజెండాలో లిఖిత పూర్వకంగా కమిటీలో ప్రస్తావించామని తెలంగాణ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జ మీడియాకు తెలిపారు. అయితే ఏపీ అధికారులు ఎలాంటి ఎజెండా లేకుండా హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ చేసిన ప్రతిపాదనలకు సైతం వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జోక్యం చేసుకున్న సీడబ్ల్యూ సీ చైర్మెన్ వారంలోగా ఎజెండా అంశాలు ఖరారు చేసి లిఖితపూర్వకంగా ఇవ్వాలని ఏపీకి సూచించారు. అంశాలు ఖరారయ్యాక భేటీ తేదీని నిర్ణయిస్తామని ఆయన ఇరు రాష్ట్రాలకు తెలియజేశారు.

పోలవరం-నల్లమల సాగర్ అంశాన్ని ఎజెండాలో పెట్టొద్దు : తెలంగాణ తెలంగాణ జలవనరుల శాఖ

ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జ మాట్లాడుతూ ఏపీ నిర్మించతలపెట్టిన పోలవరం-నల్లమల సాగర్ అంశాన్ని కేంద్ర జల వివాదాల పరిష్కార కమిటీ ఎజెండాలో చేర్చొద్దని స్పష్టం చేశామన్నారు. ఈ అంశంపై ఇప్పటికే కేంద్రానికి లేఖ రాసిన విషయాన్ని గుర్తు చేశారు. రెండు రాష్ట్రాల మధ్య జలవివాదాలకు సంబంధించి చర్చించే ఎజెండాను నిర్ణయించేందుకే మొదటి సమావేశం జరిగిందన్నారు. కేవలం గోదావరి, కృష్ణా నీటి వివాదాలకు సంబంధించి అంతర్రాష్ట్ర అంశాలపై ఈ సమావేశం జరిగిందని తెలిపారు. అయితే ఆంధ్రప్రదేశ్ తరపున తొలి సమావేశంలో ఎలాంటి ప్రతిపాదనలు ఇవ్వలేదని, వారంలో సమర్పిస్తామని ఏపీ అధికారులు చెప్పినట్టు రాహుల్ బొజ్జ తెలిపారు.

అయితే ఏపీ ప్రతిపాదనలు ఇచ్చాకే సీడబ్ల్యూసీ అంశాల వారీగా ఎజెండా నిర్ణయిస్తుందని, వాటి ఆధారంగా కమిటీ రెండో సమావేశంలో చర్చిస్తామని అన్నారు. ప్రస్తుతం కృష్ణా, గోదావరి నది జలాలకు సంబంధించి మొత్తం కేటాయింపులపై ట్రిబ్యునల్‌లో వాదనలు జరుగుతున్నాయని రాహుల్ బొజ్జా తెలిపారు. ఒకవేళ కేంద్ర జల వివాదాల పరిష్కార కమిటీలో ఈ సమస్యలను పరిష్కరించుకోగలిగితే, సుప్రీంకోర్టు, ట్రిబ్యునల్ నుంచి అభ్యంతరాలను వెనక్కి తీసుకోవచ్చున్నారు. ఈ సమావేశానికి సీడబ్ల్యూసీ అధికారులు, కష్ణానది యాజమాన్య మండలి (కేఆర్ఎంబీ), గోదావరి నది యాజమాన్య మండలి (జీఆర్ఎంబీ), నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ చైర్మెన్లు, కేంద్ర జలసంఘం చీఫ్ ఇంజినీర్, తెలంగాణ నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్, ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ అంజద్ హుస్సేన్, కేంద్ర రాష్ట్ర సమన్వయ అధికారి గౌరవ్ ఉప్పల్, ఏపీ జలవనరుల శాఖ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి తదితరులు హాజరయ్యారు.

## ఉపాధి హక్కుపై మోడీ కుట్ర




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడం ద్వారా మోడీ అసలు రూపం బయటపడిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి నాగయ్య, ఆర్ వెంకట్రాములు, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ విమర్శించారు. శుక్రవారం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆస్పత్రి ముందున్న గాంధీ విగ్రహం ఎదుట మహాత్మాగాంధీ వర్థంతి నేపథ్యంలో చేపట్టిన 'నరేగా బచావో' దేశవ్యాప్త నిరసనలో భాగంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ప్రసాద్, బి పద్మ, డీబీఎఫ్ నాయకులు పులి కల్పన, తెలంగాణ గిరిజన సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మానాయక్, ఆర్ శ్రీరాంనాయక్, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్‌బాబు, వృత్తి సంఘాల సమన్వయ కమిటీ నాయకులు పి ఆశయ్య, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, రైతు స్వరాజ్య వేదిక నాయకులు హర్ష, ఆర్ ఆంజనేయులు తదితరులు మాట్లాడారు. జి నాగయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి జరిగినప్పుడే అసలైన అభివృద్ధి అనే మహాత్మా గాంధీ కలను సాకారం చేయాలనే సంకల్పంతోనే ప్రజల ఆకాంక్ష మేరకు ఉపాధి హామీ చట్టానికి మహాత్మా గాంధీ పేరు పెట్టారని గుర్తు చేశారు. అందుకు అనుగుణంగానే మొదటిదశలో ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్‌లో నాలుగు శాతం నిధులు కేటాయించారనీ, దానితో కొంత మేర గ్రామీణ పేదలకు మేలు జరిగిందని వివరించారు. మోడీ అధికార పగ్గాలు చేపట్టాక ఉపాధి హామీపై కక్ష కట్టారని విమర్శించారు. చట్టాన్ని బలహీన పర్చేందుకు కొత్త కొత్త జీవోలు తీసుకొచ్చి, పలు రకాలుగా కూలీలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్చటం వల్ల కూలీలకు ఒరిగే ప్రయోజనం ఏమిటో చెప్పాలని కేంద్రాన్ని నిలదీశారు. మరోవైపు ఈ చట్టానికి కేంద్ర బడ్జెట్‌లో క్రమంగా నిధులను తగ్గిస్తూ ఈ ఆర్థిక సంవత్సరంలో 1.37 శాతానికి కుదించారని విమర్శించారు. మెటీరియల్‌కు 10 శాతానికి మించి ఖర్చు చేయకూడదని చట్టంలో ఉన్నప్పటికీ, దానిని అతిక్రమించి 40 శాతానికి పెంచి కాంట్రాక్టర్లకు అనుకూలంగా ఉపాధి హామీని మార్చారని గుర్తు చేశారు. చట్టానికి ఆధార్ ప్రామాణికమే కాదని సుప్రీంకోర్టు చెప్పినప్పటికీ, ఆధార్‌కు అనుసంధానం చేసి కోటికిపైగా జాబ్ కార్డులు, ఏడు కోట్ల మంది లబ్దిదారులకు ఉపాధి హామీని రద్దు చేశారనీ, మోడీ ప్రభుత్వానికి కూలీలంటే ఎందుకంత కక్ష అని ప్రశ్నించారు. ఇదే పద్ధతిని కొనసాగిస్తే ఉపాధి కూలీలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరిరచే వరకు పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. మహాత్మా గాంధీపై గౌరవం ఉంటే ఉపాధి హామీ చట్టానికి రూ.2.50 లక్షల కోట్ల నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్ వెంకట్రాములు మాట్లాడుతూ వామపక్షాల ఒత్తిడితో వచ్చిన నరేగాను రద్దు చేసి బీజేపీ ప్రభుత్వం పేదల పొట్ట కొట్టిందని విమర్శించారు. ఇప్పటికైనా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలనీ, కొత్తగా తీసుకువచ్చిన వీబీ జీఆర్ఏఎంజీ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా 33 కోట్ల మంది కూలీల హక్కులను కాలరాస్తున్న బీజేపీకి వ్యతిరేకంగా ఉద్యమం తప్పదని హెచ్చరించారు. సోమవారం ఇందిరా పార్కు వద్ద నిర్వహించే చలో హైదరాబాద్‌కు కూలీలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## 'కరెంట్' సమ్మర్ యాక్షన్ ప్లాన్



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రానున్న వేసవి కాలంలో పెరగనున్న డిమాండ్‌కు తగ్గట్టు విద్యుత్ సరఫరా కోసం దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ తగు చర్యలు చేపడుతోంది. వేసవిలో డిస్కం పరిధిలో రికార్డు స్థాయిలో నమోదయ్యే విద్యుత్ డిమాండును తట్టుకునేలా సంస్థ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ ఆదేశాలతో డిస్కం అధికారులు సమ్మర్ యాక్షన్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. గ్రేటర్‌లోని మూడు జోన్లలో 3,357 డీటీఆర్‌లు, 163 పీటీఆర్‌లను ఏర్పాటు చేయనున్నారు. రూరల్ జోన్‌లో 4,174 డీటీఆర్స్, 370 పీటీఆర్‌లను అదనంగా ఏర్పాటు చేసేందుకు డిస్కం అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ పనులు ఫిబ్రవరి మొదటి వారం వరకు పూర్తికానున్నట్టు డిస్కం అధికారులు తెలిపారు.

ఫిబ్రవరి మొదటి వారంలో పూర్తి

గ్రేటర్ పరిధిలోని జోన్లతోపాటు రూరల్ జోన్‌లోనూ సమ్మర్ రాకముందే విద్యుత్ వినియోగం అనూహ్యంగా పెరుగుతోంది. సాధారణంగా మార్చి మొదటి వారంలో నమోదు కావాల్సిన విద్యుత్ డిమాండ్ జనవరి నాలుగో వారంలోనే వెలుగు చూస్తోంది. ఇది ఇలాగే కొనసాగితే.. ఏప్రిల్ చివరి నాటికి గ్రేటర్‌తోపాటు రూరల్ జోన్‌లో విద్యుత్ డిమాండ్ 5 వేల మెగావాట్లకు చేరుకోనున్నట్టు డిస్కం అంచనా వేసింది. వేసవి కార్యాచరణలో భాగంగా ఇప్పటికే ఓవర్ లోడుతో ఉన్న సబ్‌స్టేషన్లు / ఫీడర్లు, పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించి, ఆ మేరకు వాటి సామర్థ్యాన్ని పెంచాలని నిర్ణయించింది. ఈ మేరకు సమ్మర్ యాక్షన్ ప్లాన్ పనులను చేపట్టింది. మెట్రో, రంగారెడ్డి, మేడ్చల్ జోన్లతోపాటు రూరల్ ప్రాంతాలైన ఉమ్మడి మహబూబ్‌నగర్, ఉమ్మడి మెదక్, ఉమ్మడి నల్లగొండ జిల్లాల్లో ఏర్పాట్లు చేస్తోంది.

గ్రేటర్ పరిధిలోని 10 సర్కిళ్లలో కొత్తగా 3,357, రూరల్ పరిధిలో 4,174 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు(డీటీఆర్)లను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే, గ్రేటర్ పరిధిలో 163, రూరల్ పరిధిలో 207 పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసేందుకు డిస్కం చర్యలు చేపట్టింది. ఇప్పటికే దాదాపు 80శాతానికి పైగా పూర్తి చేశారు. ఫిబ్రవరి మొదటి వారం వరకు గ్రేటర్ తోపాటు రూరల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులన్నీ పూర్తి చేయడమే లక్ష్యంగా డిస్కం చర్యలు తీసుకుంటోంది. గ్రేటర్ పరిధిలో సబ్ స్టేషన్లలో అనూహ్యంగా పెరిగే విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని 163 పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు (పీటీఆర్), కొత్తగా 11 కేవీ ఫీడర్లు 527, 33 కేవీ ఫీడర్లు 118 అందుబాటులోకి తీసుకురానున్నారు. అలాగే, రూరల్ పరిధిలో 207 పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు (పీటీఆర్), కొత్తగా 11 కేవీ ఫీడర్లు 323, 33 కేవీ ఫీడర్లు 93 ఏర్పాటుకు చర్యలు కొనసాగుతున్నాయి.

పెరుగుతున్న కొత్త కనెక్షన్లు

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మొత్తం 67.95 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉండగా, వీటిలో 55.98 లక్షల గృహ, 9.15 లక్షల వాణిజ్య, 38 వేల పారిశ్రామిక, 1.53 లక్షల వ్యవసాయ, మరో 90 వేలకుపైగా ఇతర కనెక్షన్లు ఉన్నట్టు అంచనా. ప్రతి నెలా కొత్తగా మరో 35 వేల కనెక్షన్లు పెరుగుతున్నాయి.

పెరుగుతున్న విద్యుత్ వినియోగం

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఎండాకాలంలో ప్రతి ఏడాదీ సగటున 15శాతం వృద్ధితో విద్యుత్ డిమాండ్ నమోదవుతోంది. ఇదే తరహాలో ఈసారి వేసవిలోనూ విద్యుత్ డిమాండ్ గతం కంటే ఎక్కువగా రికార్డు స్థాయిలో గణనీయమైన వృద్ధి నమోదవుతుందని డిస్కం అంచనా వేసింది. డిమాండ్ ఎంతగా పెరిగినా సరఫరాలో ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలనే సంస్థ సీఎండీ ఆదేశాల మేరకు అధికారులు డిమాండ్‌ను మదింపు చేస్తూ తగు ఏర్పాట్లు చేసే పనుల్లో నిమగమయ్యారు.

సిబ్బంది, అధికారులు అప్రమత్తం

ముషారఫ్ ఫరూఖీ, సీఎండీ, టీజీ-ఎస్పీడీసీఎల్

వేసవిలో పెరుగనున్న డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయమూ ఏర్పడకుండా చూసేందుకు డిస్కం సిద్ధంగా ఉంది.

# క్రీడలతోనే సమగ్ర వికాసం ఎంపీ గోడం నగేష్

## బోథ్‌లో ఘనంగా ముగిసిన జిల్లా స్థాయి బాలికల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్--2026



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ ఎంపీ జి నగేష్



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా





హాజరైన విద్యార్థులు



అదిలాబాద్ జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలుకుతున్న చిన్నారులు

క్రీడలు విద్యార్థులలో క్రమశిక్షణను పెంపొందించడమే కాకుండా మానసిక, శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయని ఆదిలాబాద్ ఎంపీ గోడం గణేష్ అన్నారు. బోథ్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల క్రీడా ప్రాంగణంలో మూడు రోజుల పాటు ఉత్సాహంగా సాగిన 'జిల్లా స్థాయి బాలికల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్--2026' శుక్రవారం ఘనంగా ముగిసింది ఈ ముగింపు వేడుకలకు ఎంపీ గోడం గణేష్‌తో పాటు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, జిల్లా కలెక్టర్ రాజార్షి షా, ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మాట్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ప్రతిభకు పదును పెట్టాలి: ఎంపీ గోడం నగేష్

గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో అద్భుతమైన ప్రతిభ దాగి ఉందని, ఇలాంటి క్రీడా వేదికలు వారిలోని నైపుణ్యాన్ని వెలికితీసేందుకు దోహదపడతాయని అన్నారు. క్రీడలు కేవలం వినోదం కోసం మాత్రమే కాదని, అవి విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. జిల్లా స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎదిగేలా క్రీడాకారులు పట్టుదలతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థినులు చదువుతో పాటు సమానంగా క్రీడల్లోనూ రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ప్రతిభకు నిదర్శనం మన విద్యార్థులు: ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బోథ్ ప్రాంత విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ప్రతిభ కనబరుస్తుండటం గర్వకారణమన్నారు. క్రీడాకారులకు అవసరమైన మౌలిక వసతులు, సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి విద్యార్థిని క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగి తనలోని ప్రతిభను నిరూపించుకోవాలని ఆకాంక్షించారు.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి: కలెక్టర్ రాజార్షి షా

చదువుతో పాటు క్రీడలు విద్యార్థుల సమగ్ర వికాసానికి కీలకమని పేర్కొన్నారు. లక్ష్య సాధనలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే శక్తి క్రీడల ద్వారా లభిస్తుందని చెప్పారు. బాలికలు అన్ని రంగాల్లో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థినులకు మెడల్స్, ట్రోఫీలు, బహుమతులు అందజేశారు. ముగింపు వేడుకల ప్రారంభంలో విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. క్రీడా ప్రాంగణం ఉత్సవ వాతావరణంతో కళకళలాడింది. అనంతరం ముఖ్య అతిథులను అధికారులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు మల్లెపూల నర్సయ్య, అదనపు కలెక్టర్లు శ్యామలదేవి, రాజేశ్వర్, జిల్లా క్రీడా అధికారి శ్రీనివాస్ వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ఖర్చులు వెల్లడించాలి:

## జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు జి. వీరా రెడ్డి



కలెక్టరేట్లో సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ కిషోర్ బాబుతో కలిసి మాట్లాడుతున్న మున్సిపల్ ఎన్నికల అధికారి జి వీరారెడ్డి

నిర్మల్ జిల్లా జనవరి 30 అమృత్ తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులంతా తమ ఎన్నికల ఖర్చుల వివరాలను తప్పనిసరిగా నిర్ణీత గడువులోగా సమర్పించాలని జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు జి. వీరా రెడ్డి తెలిపారుశుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్‌తో కలిసి సంబంధిత అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అభ్యర్థులకు ఎన్నికల వ్యయాలపై పూర్తి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అసిస్టెంట్ వ్యయ పరిశీలకులు అభ్యర్థుల ఖర్చులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అన్ని రకాల ఫారాలు, రిజిస్టర్లను సక్రమంగా పూరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు షుజావుద్దీన్, డీఈవో భోజన్న, డీసీఓ నర్సయ్య, అసిస్టెంట్ వ్యయ పరిశీలకులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వాణి పాఠశాలలో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు




బీరవెల్లి వాణి పాఠశాలలో ఘనంగా జాతిపిత మాత్మ గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్న దృశ్యం

నిర్మల్ జిల్లా సారంగాపూర్ జనవరి 30 అమృత్ తెలంగాణ సారంగాపూర్ మండలం బీరవెల్లి గ్రామంలోని వాణి అప్పర్ ప్రైమరీ స్కూల్ (ఖురా) లో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి, ఆ మహనీయునికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వాణి మాట్లాడుతూ, గాంధీజీ చూపిన సత్యం, అహింస, సరళ జీవనం మార్గాలు నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. ఆయన కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు గాంధీజీ ఆశయాలను తమ జీవితాల్లో అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లస్మన్న,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని రెండు నిమిషాలు మౌనం పాటించి గాంధీజీకి నివాళులు అర్పించారు.

# అదిలాబాద్ మున్సిపల్ ఎన్నికల కలెక్టర్ తో కలిసి పరిశీలించిన ఎన్నికల ఇంచార్జ్ డి హనుమంత్ నాయక్



ఎన్నికల అధికారులకు సూచనలు ఇస్తున్న అదిలాబాద్ మున్సిపల్ పరిశీలికులు డి హనుమంత్ నాయక్



పర్యవేక్షణ చేస్తున్న ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ మరియు పరిశీలికుడు డి హనుమంత్ నాయక్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి మున్సిపల్ ఎన్నికలనేపథ్యంలోస్థానిక టిటిడీసీలోఏర్పాటుచేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలనుసాధారణఎన్నికల పరిశీలకులు డి.హనుమంత్ నాయక్, కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారుజిల్లా కలెక్టర్‌రాజర్షిషా.పాల్గొన్న స్థానిక సంస్థలఅదనపు కలెక్టర్‌రాజేశ్వర్,మున్సిపల్ కమిషనర్ రాజు,ఎన్నికల సిబ్బంది, తదితరులు.

# అర్జుని గ్రామంలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

## మారుమూల ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తాం: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



రిబ్బన్ కట్ చేస్తున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా



అదిలాబాద్ జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు



కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు



ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో పిల్లలను అభినందించిన అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా

అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ గాదిగూడ మండలం అర్జుని గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (పీఎస్‌ఈ)లో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ కు గ్రామస్తులంతా సాదర స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే గాదిగూడ మండలంలోని రహదారుల పరిస్థితిని మెరుగుపరిచి, ప్రతి గ్రామానికి మెరుగైన రోడ్డు సౌకర్యం కల్పించేందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు గ్రామంలోని అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటామని, గృహ నిర్మాణ పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ప్రారంభించి ఆహార హారపదార్థాలను కలెక్టర్ రుచి చూసారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కమలాబాయి, పటేల్ ?రావుజీ పటేల్, తహసిల్దార్ ?సత్యనారాయణ, ఎంపీడీవో ?శ్రీనివాస్, ఎంపిఓ?గంగాధర్, ఏంఈఓ ?రమేష్, ప్రధానోపాధ్యాయులు ?మెస్రం శేఖర్, రాయ్ సెంటర్ సార్ మేడి ?మండాడి దౌలత్ రావు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఝరి నుండి కుండీ కొలంగూడ వరకు 5.13 కిలోమీటర్లు 6.22 కోట్లతో మంజూరైనా బిటి రోడ్డు ను శుక్రవారం గాదిగూడ మండలం కుండి గ్రామంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా పరిశీలించి అధికారులకు, కాంటాక్టర్ కు పలు సూచనలు చేశారు.



బోర్డును పరిశీలిస్తున్న ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా



కాలినడక నడుస్తున్న ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్

అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ పాల్గొన్న స్టేట్ కౌన్సిలిటి మానిటర్ అధికారి హనుమంత్ రావు, జెఇ లింగన్న, రోడ్డు కాంట్రాక్టు ముంతాజ్, ఎంపీడీఓ శ్రీనివాస్, మండల తహసీల్దార్ సత్యనారాయణ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మారశ్వనే యోగేష్, ఆయా గ్రామాల సర్పంచ్లు కన్ను బాయి, పూసం బాధిరావ్, చంద్రకళ రాజు, అధికారులు, తదితరులు.

# ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడా పోటీలు: ఎంపీడీవో

ముధోల్ :అమృత్ తెలంగాణ: గ్రామీణ ప్రాంతాల్లో ని విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్ క్రీడ పోటీలు దోహద పడుతాయని ఎంపీడీవో లవ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవరణలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో ఎంతోమంది ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని, వారి ప్రతిభను చాటేలా విద్యార్థులు సీఎం కప్ క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ. మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి విద్యార్థులు మండలానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఖోఖో,కబడ్డి,వాలీబాల్ క్రీడలను నిర్వహించారు.

## మూడవ రోజు ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ను పరిశీలించి న డి. శ్రీనివాస్.










మెట్ పల్లి అమృత్ తెలంగాణ జనవరి 30: మెట్పల్లి ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని పుర ఎన్నికల వ్యయ పరిశీలకుడు డి శ్రీనివాస్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ మేనేజర్ వెంకటలక్ష్మి సిఐ అనిల్ కుమార్ టి పి ఓ రాజేంద్రప్రసాద్,ఆర్వో మిర్జా అజ్మతుల్లా బేగ్, సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, జే ఏ ఓ రమేష్, టిఎంసి సోమిడి శివ,ముజీబ్, పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ లో చేరిన అబ్దుల్ గఫ్ఫార్

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ సల్మాన్ బీఆర్ఎస్ లో చేరిక**
**నిర్మల్ మునిసిపాలిటీలో ఖాళీ అవుతున్న కాంగ్రెస్ బీజేపీ**



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి నిర్మల్ మునిసిపల్ ఎన్నికల్లో భాగంగా అధికార కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి కౌన్సిలర్ ఆశవాహులు గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ సల్మాన్ మరియు వార్డు నంబర్ 14 సోఫీ నగర్ నాయకులు అబ్దుల్ గఫ్ఫార్ దాదాపు 150 మందితో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి రాంకిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ మాజీ టౌన్ కార్యదర్శి



**కండవగప్పిన శాసనసభ్యులు అనిల్ జాదవ్ పక్కన మాజీ కౌన్సిలర్ తిరుగులేని నేత రాజేందర్**

గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బి ఆర్ఎస్ పార్టీ బలంగా మారుతున్న సమీకరణాలు తిరుగులేని లి నేతగా రావడం మాజీ కౌన్సిలర్ రాజేందర్ నిర్మల్ మునిసిపాలిటీ లోని వార్డు నంబర్ 22 వైఎస్ఆర్ కాలనీ, విశ్వనాత్ పెట్ కి చెందిన కాంగ్రెస్ మాజీ పట్టణ కార్యదర్శి, కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి మొహమ్మద్ మినాజ్ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. గులాబీ కార్యకర్తల్లో జోష్ పెరిగిందని, నిర్మల్ మునిసిపల్ చైర్మన్ పీఠాన్ని దక్కించుకునే దిశగా కష్టపడుతున్నామని తెలిపారు. అందరూ కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కష్టపడదామని అన్నారు. కార్యక్రమంలో నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి రాంకిషన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మారుకొండ రాము నయ్యుమ్ తదితరులు ఉన్నారు

## ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలి

ఉప్పునుంతల : అమృత్ తెలంగాణ:విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని శుక్రవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతల నాగరాజు డిమాండ్ చేశారు. ఉప్పునుంతల మండలం కంసానిపల్లి గ్రామంలో సంఘం ఆధ్వర్యంలో ఉపాధి పని ప్రదేశం వద్ద ఉపాధి కూలీలతో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన విబిజి రాంజీపథకంగ్రామీణపేదలపైదాడి చేయడమేనని విమర్శించారు. ఎంజీఎన్రేగా చట్టం వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు, పేద రైతులు, వృత్తిదారులకు హక్కుగా ఉపాధి కల్పిస్తోందని అన్నారు. పాత చట్టంలో వంద రోజుల పని ఇప్పటికీ పూర్తిగా అమలు కావడం లేదని, అలాంటప్పుడు కొత్త చట్టంలో 125 రోజులు కల్పిస్తున్నామని చెప్పడం ప్రజలను మభ్యపెట్టడమేనని అన్నారు. నిధుల వాటా తగ్గించడం, రాష్ట్రాలపై అదనపు భారం మోపడం, పనుల నిర్ణయాన్ని ప్రభుత్వమే తీసుకోవడం వంటి చర్యలతో ఉపాధి చట్టాన్ని నీరుగార్చే ప్రయత్నం జరుగుతోందన్నారు. జనవరి 30న మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఎంజీఎన్రేగా పరిరక్షణకు ప్రతిజ్ఞ చేసినట్లు తెలిపారు. ఫిబ్రవరి 2న నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో ధర్నా, ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెలో ఉపాధి కూలీలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ఆడే గజేందర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఇచ్చోడ మండలంలోని ముక్రా (కే) నూతన సర్పంచ్ గైక్వాడ్ జైపాల్, ఉప సర్పంచ్ బాలాజీ పటేల్



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఇచ్చోడ మండలంలోని ముక్రా (కే) గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గైక్వాడ్ జైపాల్, ఉప సర్పంచ్ బాలాజీ పటేల్ ఆయనతో పాటు నాయకులు గ్రామస్తులు, యువకులు ఉన్నారు

## ఒకటో వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన కత్తి నరేందర్ .

.. నామినేషన్ కు పెద్ద ఎత్తున హాజరైన అనుచరులు ప్రజలు.....




ఒకటవ వార్డ్ మెంబర్ గ నామినేషన్ వేసిన కత్తి నరేందర్...

నిర్మల్ జిల్లా జనవరి 30 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన నామినేషన్ల ప్రక్రియ అభ్యర్థులు పెద్ద ఎత్తున తన అనుచరులతో బ్యాండు మేళాలతో ఊరేగింపుగా వచ్చి నామినేషన్లను వేయడం జరిగింది మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేష్, మాజీ కౌన్సిలర్లు అప్పాల ప్రభాకర్, సైండ్ల ఉమారాణి శ్రీధర్, ఆధ్వర్యంలో వార్డ్ నెంబర్ 1 లో కాంగ్రెస్ అభ్యర్థి కత్తి నరేందర్ నామినేషన్ పత్రాలు అందజేయడం జరిగింది

## బెల్లూరి గ్రామం జైనథ్ మండల్ లో పౌర హక్కుల దినోత్సవం. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్. అయిండ్ల శశికాంత్.




సమావేశంలో మాట్లాడుతున్న శశికాంత్



పాల్గొన్న గ్రామస్తులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ పౌర హక్కుల దినోత్సవాన్ని ఉద్దేశిస్తూ శశికాంత్ మాట్లాడుతూ . రాజ్యాంగం పై. ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి. పౌర హక్కుల రక్షణ చట్టం 1955. (PRC–1955) లోని సాధారణ నియమాలు ఎస్సీ ఎస్టీలపై జరుగుతున్నటువంటి అట్రాసిటీలను అరికట్ట లేక పోయాయి అందువలన 1989 లో ప్రివెన్షన్ ఆఫ్ అట్రసిటీ 1989.(POA–1989) చట్టాన్ని కఠినమైన నియమాలతో రూపొందించడం జరిగింది . షెడ్యూల్ కులాల షెడ్యూల్ తెగల వారిపై అట్రాసిటీలకు పాల్పడే వారిపై కఠినమైన శిక్షలు వేస్తూ బాధితులకు తగిన విధంగా పునరావాసం మరియు ఉపశమనం కలిగించే విధముగా ఈ చట్టాన్ని రూపొందించారు... ఆయన అన్నారు . సామాజిక ఆర్థిక మరియు సంస్కృతిగా గురించి ప్రజలలో అవగాహన కల్పించడం మరియు వాటిని సమర్థవంతంగా పరిష్కరించడం కులం సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమం ప్రతినెల 30వ తేదీన ప్రతి మండలాల్ల ఎమ్మార్వో ఎంపీడీవో ఎస్సై.. ఎండోమెంట్ అధికారులు పంచాయతీ సెక్రెటరీ గ్రామ సర్పంచులకు చట్టాలపై అవగాహన కల్పించాలని. సంక్షేమ మరియు సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి కుల అవగాహన కల్పించి వాటిని పరిష్కరించడం లక్ష్యంగా చేయాలని.. ప్రభుత్వం నిజంగా వారి జీవితాలను మెరుగుపరచడానికి కృషి చేస్తుందని బలహీన వర్గాలలో విశ్వాసాన్ని పునరుద్ధించడానికి ఈ కార్యక్రమం సహాయపడుతుంది..... జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ శశికాంత్.అయిండ్ల. తెలిపారు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## నార్నూర్ మండలం లోకారి (కె) గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ రాజర్షిషా ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు.

అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలు, అధికారుల తీరుపై లబ్ధిదారుల నుండి వివరాలను సేకరించారు. ఇటీవల నార్నూర్ మండలంలో ఏఈ (హౌసింగ్) ఒకరు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన నేపథ్యంలో, సదరు అధికారి గతంలో ఈ ప్రాంతంలో పని చేసినందున ఇక్కడి లబ్ధిదారులను ఆయన విచారించారు. ఇళ్ల మంజూరులో కానీ, బిల్లుల చెల్లింపులో కానీ ఎవరైనా డబ్బులు డిమాండ్ చేశారా? ఇసుక సరఫరాలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. దీనిపై లబ్ధిదారులు స్పందిస్తూ, తమ వద్ద ఎవరూ డబ్బులు ఆశించలేదని, పనులు సజావుగానే సాగుతున్నాయని అధికారులకు వివరించారు. ఈ



మాట్లాడుతున్న ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్రాజార్షి షా

కార్యక్రమంలో తహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ శ్రీనివాస్, హౌసింగ్ ఏఈ గణేష్ ఇతర ప్రభుత్వ అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో 49వ సారీ రక్తదానం చేసిన పంచాయితీ కార్యదర్శి గురుడు శ్రీకాంత్

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ: జనవరి: 30 కోరుట్ల పట్టణంలోని విజయ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మల్లాపూర్ మండలం సిరిపుర్ గ్రామానికి చెందిన రేగుల లక్ష్మి అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ రక్తదాత వేములకుర్తి పంచాయితీ కార్యదర్శి గా పనిచేస్తున్న గూరుడు శ్రీకాంత్ గారికి సమాచారం ఇవ్వగా ఇబ్రహీంపట్నం మండలం గోధుర్ గ్రామానికి చెందిన గూరుడు శ్రీకాంత్ వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి ఓ పాజిటివ్ రక్తం ఇవ్వడం జరిగింది. గూరుడు శ్రీకాంత్ ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ వేములకుర్తి గ్రామం లో విధులు నిర్వహిస్తూ తనకున్న సమయంలో సామాజిక సేవ చేస్తూ ఉంటాడు. తన రక్తం ఓ పాజిటివ్ కాబట్టి ఎక్కడైన, ఎప్పుడైనా ఓ పాజిటివ్ రక్తం అవసరం ఉందని సమాచారం తెలపగానే వెంటనే వెళ్లి రక్తం, ప్లేట్లెట్స్ ఇవ్వడం జరుగుతుంది. ఇప్పటికి హైదరాబాద్,కరీంనగర్, నిజామాబాద్, జగిత్యాల, మెట్పల్లి పట్టణాల బ్లడ్ బ్యాంక్ లో అత్యవసర సమయంలో 49 సార్లు రక్తం ఇవ్వడం జరిగింది. అత్యవసర సమయంలో రక్తదానం చేసిన శ్రీకాంత్ గారిని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది,యువజన సంఘాల సభ్యులు, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.



## మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బి.ఆర్.ఎస్ పార్టీ అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న



సీఎం రేవంత్ రెడ్డి బొమ్మను దగ్ధం చేస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రె స్ కు తగిన గుణపాఠం చెప్పారని. మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి భయంతో కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులకు నోటీ సులు జారీ చేస్తున్నదని,తెలంగాణ ఉద్యమనేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సిట్ నోటీసులు ఇవ్వడం పనికిమాలిన చర్య అని. దానికి నిరసనగా ఆదిలాబాద్ మాజీ మంత్రివర్యులు జోగు రామన్న ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను పార్టీ కార్యాలయం ముందు తగలబెట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు..

తెలంగాణ ప్రజల గుండెల్లో ఉన్న కేసీఆర్ ను విచారణ పేరిట నోటీసులు ఇవ్వడం తెలం గాణ ప్రజలను అవమానించినట్టే అని పేర్కొన్నారు.. ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను తట్టుకోలేక కాంగ్రెస్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నదని విమర్శించారు.

## మానవత్వానికి నిదర్శనంగా నిలిచిన పోలీస్ కానిస్టేబుల్

CPR చేసి వ్యక్తి ప్రాణాలు కాపాడిన వైనం
సమయస్ఫూర్తితో విధులు నిర్వహించిన కానిస్టేబుల్ నవీన్‌ను సత్కరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి ఈ రోజు ఉదయం సుమారు 7:50 గంటల సమయంలో, భార్యాభర్తలు బైక్‌పై పోలీస్ పంపు వద్ద పెట్రోల్ కోసం వచ్చారు. పెట్రోల్ పోయించుకున్న అనంతరం ఆ వ్యక్తికి అకస్మాత్తుగా గుండె నొప్పి రావడంతో బైక్‌పై నుండి కింద పడిపోయారు. అదే సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ నవీన్ అప్రమత్తమై, ఎటువంటి ఆలస్యం చేయకుండా తక్షణమే CPR (కార్డియో పల్మనరీ రిససిటేషన్) నిర్వహించి ప్రథమ చికిత్స అందించారు. కానిస్టేబుల్ నవీన్ చూపిన సమయస్ఫూర్తి, ధైర్యం, మానవత్వం వలన ఆ వ్యక్తి ప్రాణాలు నిలబడ్డాయి. ఈ సంఘటనను అభినందిస్తూ, విధుల్లో అప్రమత్తంగా, మానవత్వంతో వ్యవహరించిన కానిస్టేబుల్ నవీన్‌ను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ప్రత్యేకంగా సత్కరించారు. ఇటువంటి సేవలు ఇతర పోలీస్ సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తాయని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా పేర్కొన్నారు




## సర్పంచులు పార్టీలకతీతంగా ఐక్యంగా ముందుకెళ్లాలి..

ఊరుకొండ : అమృత్ తెలంగాణ: ఊరుకొండ మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు అందరికి పార్టీలకతీతంగా తోడ్పాటునిస్తూ.. ఐక్యంగా ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఊరుకొండ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా గుండ్లగుంటపల్లి గ్రామ సర్పంచ్ జర్పులావత్ రమేష్ నాయక్ కు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నా ఎన్నికకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డికి, నా తోటి సర్పంచులు రుక్మారెడ్డి, మహేష్, బంగారు, శేఖర్ యాదవ్, రేణమ్మ తిరుపతయ్య, మంజుల శ్రీనివాస్, అలివేలఆంజనేయులు, అంజమ్మహనుమంతు, సోనీనరసింహ, తిరుపతమ్మశివయ్య, శైలజశ్రీశైలంలకు అందరికి పేరు పేరునా ఊరుకొండ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు, గుండ్లగుంటపల్లి గ్రామ సర్పంచ్ రమేష్ నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా నాయకుడిగా తిరుగులేని నేతగా మాజీ కౌన్సిలర్ రాజేందర్ ఆధ్వర్యంలో నిర్మల్ మునిసిపాలిటీపై గులాబీ జెండా ఎగిరే దిశగా అడుగులు

### గులాబీ బాట పట్టిన కాంగ్రెస్, బీజేపీ మాజీ కౌన్సిలర్లు గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్






మాజీ ఏఎంసి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న శాసనసభ్యులు అనిల్ జాదవ్ పక్కన మాజీ కౌన్సిలర్ రాజేందర్

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ నిర్మల్ మునిసిపల్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్, బీజేపీ మాజీ కౌన్సిలర్లు గులాబీ బాట పడుతున్నారు. పట్టణంలోని వార్డు నంబర్ 31, బోయ వాడ బస్ డిపో బీజేపీ తాజా మాజీ కౌన్సిలర్ శంకర్ పతి మరియు వార్డు నంబర్ 34, ప్రియదర్శిని నగర్ కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ చందుపట్ల రవి, చందుపట్ల సతీష్ మరియు వార్డు నంబర్ 8 కిరణపేట్ షేక్ సల్మాన్ కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా వార్డు నంబర్ 9 నుంచి మాజీ ఎఎంసి వైస్ చైర్మన్ మంచాల శ్రీకాంత్ యాదవ్ అధికార కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరితో పాటు నాయకులు రాజ్ కుమార్, సాయి రామ్, శ్రీరామ్, రవి తదితరులు బీఆర్ఎస్ లో చేరగా వారికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. నిర్మల్ మునిసిపాలిటీపై గులాబీ ఎగురవేయడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి రాంకిషన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు రాము, తదితరులు పాల్గొన్నారు

## ఇంటి గొడవలతో మనస్థాపం చెంది చెరువులో దూకిన బాలుడు

### సకాలంలో స్పందించి ప్రాణాలు కాపాడిన పోలీసులు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్






అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి ముష్కాల్ గ్రామానికి చెందిన 17 ఏళ్ల రామ్ చరణ్ అనే బాలుడు ఇంట్లో జరిగిన గొడవల కారణంగా మనస్థాపం చెంది, నిర్మల్ పట్టణంలోని కంచరోని చెరువులో దూకి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించాడు. ఈ సమాచారం తెలుసుకున్న వెంటనే నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకుని, స్థానిక జాలర్ల సహాయంతో చెరువులోకి దూకిన బాలుడిని సురక్షితంగా బయటకు తీసి, ప్రాణాలతో కాపాడారు.అనంతరం బాలుడిని టౌన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లి, అవసరమైన వైద్య సహాయం అందజేసి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ప్రస్తుతం బాలుడు సురక్షితంగా ఉన్నాడు. ఈ సందర్భంగా, అప్రమత్తంగా విధులు నిర్వహించి బాలుడిని కాపాడిన టౌన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్, పలువురు అభినందించారు.

## బీజేపీ పేదలను పట్టించుకోదు: టీపీసీసీ చీఫ్




ఆలేరు రూరల్ : అమృత్ తెలంగాణ: మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం వల్ల దేశంలోని పేదలు రెండు పూటల భోజనం చేసే పరిస్థితి వచ్చిందని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఆలేరు మండలం మందన పల్లి గ్రామంలో జరిగిన ఉపాధి హామీ పేరు మార్పుకు నిరసనగా పెద్ద ఎత్తున పేద ప్రజలతో నిరసన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని మార్చే కుట్రలు చేస్తోందన్నారు. 2019-20 సంవత్సరంలో ఆర్థిక సంక్షోభం ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతదేశంలో సంక్షేమం రాకపోవడానికి కారణం ఉపాధి హామీ పథకమే అన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెంచే ఇలాంటి పథకాల వల్ల పేదలు అభివృద్ధి చెందుతారు అన్నారు. మోడీ ప్రభుత్వం బిజెపి పాలనలో కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలపై భారాలు మోపి, పని దినాలను తగ్గించే ప్రయత్నం చేస్తుందన్నారు. దీనివల్ల గ్రామాల్లో ఉన్న పేదలు దిగువ స్థాయి రైతులు నష్టపోతారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ సిరిమర్తి రేణుక నరసయ్య,మార్కెటింగ్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ,ఆలేరు మండల పార్టీ అధ్యక్షులు కొండ్రోజు వెంకటేశ్వర రాజు మరియు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏం చేసిందో ప్రజలకు చెప్పాలి

ఆలేరు .అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలకు ఏం చేసిందో చెప్పాలని, మాజీ ప్రభుత్వ విప్పు, ఆలేరు మాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత, బి ఆర్ఎస్ ఎన్నికల ఇన్చార్జ్ పసుల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆలేరు పట్టణంలో శుక్రవారం ప్రకాష్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే ,బంగారు తెలంగాణ కొరకు కేసిఆర్ ఎంతో కృషి చేశారన్నారు. ఎన్నికల సమయంలో కేటీఆర్, కెసిఆర్, హరీష్, సంతోష్ లకు సీట్ నోటీసులు ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యక్ష ఇబ్బందుల గురిచేస్తుందన్నారు. ఆలేరు, యాదగిరిగుట్ట మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఈ సమావేశంలో విఆర్ఐ నాయకులు కైలాస్యేశ్వర్ గౌడ్, బిఆర్ఎస్ ఆలేరు పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

## అందమైన గులాబీలా మృణాల్ మెరుపులు




గులాబీల మధ్య నవ్వుతూ.. మృణాల్ ఠాకూర్ తన లేటెస్ట్ ఫోటోషూట్‌లో వసంతాన్ని స్వాగతించేసింది. గులాబీల మధ్య నవ్వుతూ.. మృణాల్ ఠాకూర్ తన లేటెస్ట్ ఫోటోషూట్‌లో వసంతాన్ని స్వాగతించేసింది. కోస్మోపాలిటన్ మ్యాగజైన్ కోసం ఆమె చేసిన ఈ ఫోటోషూట్ ఎంతో బ్యూటీఫుల్ గా ఉంది. పూలతో ముడిపడిన రంగుల దుస్తులు మరింత అందంగా హైలెట్ అయ్యాయి. పింక్, గ్రీన్, క్రీమ్ రంగుల్లో ఉండే డ్రెస్సులతో ఆమె వేసిన పోజులు మనసును తాకేలా ఉన్నాయి. ఈ ఫోటోలు ఆమెలోని ఫెమినిన్ గ్లామర్‌తో పాటు ఇంటెన్సిటీని కూడా చూపిస్తున్నాయి. తెలుగు ప్రేక్షకులకు 'సీతారామం' చిత్రంతో చాలా దగ్గరైన మృణాల్.. ఆ తర్వాత 'హాయ్ నన్న' లాంటి సినిమా ద్వారా మంచి గుర్తింపు పొందింది. తక్కువ సమయంలోనే దక్షిణాది పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుంది. నటనలో ఆమె చూపించిన హావభావాలను ఇప్పటికే అన్ని వర్గాల ఆడియెన్స్ మెచ్చుకుంటారు. అదే అనుభూతిని ఈ ఫోటోల్లో కూడా పలికిస్తోంది. ఇక ఈ ఫోటోషూట్‌కు 'బ్లూమింగ్ ఇన్‌టు ఏ న్యూ సీజన్' అనే క్యాప్షన్ పెట్టిన మృణాల్.. వసంతాన్ని, కొత్త ప్రారంభం అంటూ అందమైన వివరణ ఇచ్చింది. ఫోటోషూట్ కోసం ఆమె ఫ్లవర్ ఆర్ట్‌ని పటిష్టంగా ఉపయోగించిన విధానం, బ్యాక్‌డ్రాప్ డిజైన్ వరకు అన్నీ ప్రత్యేకంగా నిలిచాయి. మొత్తానికి మృణాల్ ఠాకూర్ తన ఫోటోషూట్‌తో మరోసారి ఎంతగానో ఎట్రాక్ట్ చేసింది. ఇక ఆమె సినిమాల విషయానికి వస్తే.. మంచి విజయాలు వచ్చిన తరువాత కూడా అమ్మడు తొందర పడకుండా నెమ్మదిగా కంటెంట్ ఉన్న సినిమాలను సెలెక్ట్ చేసుకుంటోంది. ప్రస్తుతం బాలీవుడ్ లో సన్ ఆఫ్ సర్దార్ 2, పూజా మేరీ జాన్ లాంటి సినిమాల్లో నటిస్తోంది. అలాగే తెలుగులో అడివి శేష్ డెకాయిట్ లో కూడా ఆమె హీరోయిన్ గా నటిస్తోంది.

## బీచ్‌లో అందాల బికినీ శిల్పం



తాజాగా మరోసారి అంతా షాక్ అయ్యే విధంగా బికినీ ఫోటోలను షేర్ చేయడం ద్వారా వేదిక వార్తల్లో నిలిచింది. రెండు దశాబ్దాల క్రితం తమిళ్ మూవీ 'మద్రాసి' సినిమాతో సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ వేదిక. ఇండస్ట్రీలో అడుగు పెట్టి సుదీర్ఘ కాలం అయినా, నాలుగు పదుల వయసుకు చేరువ అయినా కూడా వేదిక అందం ఏమాత్రం తగ్గలేదు. ఈమధ్య కాలంలో వేదిక సోషల్ మీడియాలో షేర్ చేస్తున్న ఫోటోలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి. కెరీర్ మొదటి నుంచి అందంగా, గ్లామర్ గా కనిపిస్తూ వస్తున్న వేదిక ఇప్పుడు కూడా ఏమాత్రం తగ్గకుండా అందంగా కనిపిస్తూ సోషల్ మీడియాలో నెటిజన్స్‌ను కవ్విస్తోంది. తాజాగా మరోసారి అంతా షాక్ అయ్యే విధంగా బికినీ ఫోటోలను షేర్ చేయడం ద్వారా వేదిక వార్తల్లో నిలిచింది. ప్రీ రిలీజ్ ఈవెంట్ బిగ్ ట్విస్ట్! తెలుగులో 2007లో నందమూరి కళ్యాణ్ రామ్‌తో కలిసి 'విజయదశమి' సినిమాతో అడుగు పెట్టిన వేదిక ఆ తర్వాత చాలా తెలుగు సినిమాల్లో నటించింది. కానీ ఆశించిన స్థాయిలో గుర్తింపు దక్కలేదు. తెలుగులో ఈమె బాలకృష్ణకు జోడీగా రూలర్ సినిమాలో నటించి మెప్పించింది. ఆ తర్వాత బంగార్రాజు సినిమాలో ముఖ్య పాత్రలో నటించడం ద్వారా మరోసారి అందరి దృష్టిని ఆకర్షించింది. తెలుగులో ఈమె గత ఏడాది రజాకార్, ఫియర్ సినిమాల్లో నటించి మెప్పించింది. గత ఏడాదిలోనే ఒక తమిళ్ సినిమాను కూడా చేయడం ద్వారా గత ఏడాది బిజీ బిజీగా ఉంది. ఈ ఏడాది రెండు లేదా మూడు సినిమాలతో ఈ అమ్మడు ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే గన అనే కన్నడ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇదే ఏడాదిలో మరో రెండు సినిమాలతో వేదిక ప్రేక్షకుల ముందుకు వస్తుందని తెలుస్తోంది. సోషల్ మీడియాలో ఈమె రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో 4.2 మిలియన్ ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న వేదిక రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఇప్పటికే చాలా సార్లు బికినీ ఫోటోలను షేర్ చేయడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇప్పుడు మరోసారి టూ పీస్ బికినీతో బీచ్‌లో ఫోటోలకు ఫోజ్ ఇచ్చి అందాల శిల్పమా అంటూ అంతా ఆశ్చర్య పోయే విధంగా ఫోటోలకు ఫోజ్ ఇచ్చి ఇలాంటి అందమైన ఫోటోలను షేర్ చేయడం వల్లే వేదిక కి ఇంకా వరుసగా ఆఫర్లు వస్తున్నాయి. అయితే స్టార్ హీరోల సినిమాలో నటించకున్నా ఈ స్థాయిలో పాపులారిటీ దక్కించుకుని, ఎక్కువ సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకోవడం ఈమెకు మాత్రమే చెల్లిందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. కెరీర్ ఆరంభంలో మోడలింగ్ చేసిన ఈమె ప్రముఖ కంపెనీకి చెందిన యాడ్స్‌లో నటించడం ద్వారా గుర్తింపు దక్కించుకుని సినిమాల్లో ఆఫర్లు సొంతం చేసుకుంది. పలు అవార్డులను రివార్డులను, రికార్డ్‌లను సొంతం చేసుకున్న వేదిక ముందు ముందు అయినా తన అందంకు తగ్గ స్థాయిలో ఆఫర్లను సొంతం చేసుకుంటుందేమో చూడాలి

## చక్కనమ్మల స్నేహం అలా కుదిరింది!

బాలీవుడ్ యువనాయికలు సారా అలీఖాన్- జాన్వీ కపూర్ ల మధ్య స్నేహం అభిమానులకు కొత్తేమీ కాదు. ఈ జోడీ తరచుగా వెకేషన్ స్పాట్స్ నుంచి ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుంటారు. ఇటీవలే ఆ ఇద్దరూ కలిసి కేదార్ నాథ్ ఆలయాన్ని సందర్శించినప్పటి ఫోటోలు వైరల్ అయ్యాయి. సారా అలీ ఖాన్ - జాన్వీ కేదార్ నాథ్ ఆలయాన్ని సందర్శించిన ఫోటోలను అభిమాన సంఘాలు పోస్ట్ చేయగా వాటిలో ఇద్దరూ శివుడిని ప్రార్థిస్తూ కనిపించారు. అంతకుముందు కూడా వీరిద్దరూ రణవీర్ సింగ్ 'ది బిగ్ పిక్చర్' అనే టీవీ షోలో కనిపించారు. తమ మధ్య స్నేహం గురించి మాట్లాడారు. ఎపిసోడ్ సమయంలో రణవీర్- జాన్వీ -సారాలను వారి స్నేహం (స్నేహితులు) గురించి ఎక్కువగా అడిగాడు. నిజానికి ఆ ఇద్దరికీ కామన్ ఫ్రెండ్స్ ఉన్నారు. కాలక్రమంలో స్నేహం కుదిరింది. జాన్వీ అందించిన వివరాల ప్రకారం.. ఆ ఇద్దరికీ చిన్నప్పటి నుంచి పరిచయం ఉంది. నేను సారాను ఒక అవార్డు ఫంక్షన్ లో మొదటిసారి కలిశాను.

## ఎర్ర చీర కట్టులో సంయుక్త



రెగ్యులర్‌గా సోషల్ మీడియా ద్వారా ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా సంయుక్త మీనన్ తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. మలయాళ సినిమా పాప్‌కార్న్‌తో దాదాపు దశాబ్ద కాలం క్రితం సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ సంయుక్త మీనన్. వరుసగా మలయాళ సినిమాలు చేస్తూ వచ్చిన ఈమెకు 2018లో కలరి అనే తమిళ సినిమాలో నటించే అవకాశం దక్కింది. అత్యధిక మలయాళ సినిమాల్లో నటించిన సంయుక్త మీనన్ ఆ తర్వాత తమిళ్‌లో ఎక్కువ సినిమాల్లో నటించింది. ఈ అమ్మడు తెలుగు ప్రేక్షకులకు కూడా పలు సినిమాలతో సుపరిచితురాలు అయింది. తెలుగులో ఈమె భీమ్లా నాయక్ సినిమాలో ముఖ్య పాత్రలో నటించడం ద్వారా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చింది. తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఈ అమ్మడికి విరూపాక్ష సినిమాతో భారీ విజయం దక్కింది. తెలుగులో వరుసగా సార్, విరూపాక్ష, బింబిసార సినిమాలతో సక్సెస్‌లు దక్కాయి. దాంతో ఈ అమ్మడు ఎక్కువ ఆఫర్లు దక్కించుకుంది. ప్రస్తుతం తెలుగులో ఈమె మూడు సినిమాల్లో నటిస్తోంది. మూడు సినిమాలు సైతం ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న అఖండ 2 సినిమాలోనూ ఈమె కీలక పాత్రలో కనిపించబోతుందనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు ఆ విషయమై అధికారికంగా క్లారిటీ రాలేదు. నారి నారి నడుమ మురారి సినిమాలోనూ ఈమె నటిస్తున్న విషయం తెల్సిందే.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com